# మోసకారులకు బుద్ధి చెప్పండి




ప్రచార సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

## వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

ధారూరు, నవంబర్ 2 : బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన పథకాలు, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతూ మరోసారి మోసం చేసేందుకు సిద్ధమైందని వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. గురువారం ధారూరు మండల పరిధిలోని మున్నూర్ సోమారం,కొండాపూర్‌కలాన్, ధర్మాపూర్, నర్సాపూర్, గడ్డమీది గంగారం, కుక్కింద, అవుసుపల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కుక్కంద గ్రామంలో ఎడ్లబండిపై ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ప్రాంతాన్ని ముంచిన మాయిముంత లేనోడు మాజీ మంత్రి మళ్లొస్తుండు ఎవ్వరూ నమ్మొద్దని, రాజకీయ టూరిస్టులకు శాశ్వతంగా మన వికారాబాద్ నుంచి పంపి వేయాలన్నారు. మీతో నేను కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరిం చేందుకు కృషి చేశానన్నారు. గతంలో ఉన్న ఎమ్మెల్యేలు ఓట్లు ఉన్నప్పుడు, ప్రారం భోత్సవాలు ఉన్నప్పుడు మాత్రమే ప్రజల కంటికి కనిపించేవారని గుర్తు చేశారు. కర్ణాటక రాష్ట్రం వారు వచ్చి ఇక్కడ అభివృద్ధి చేస్తామంటే ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరన్నారు. స్థానికుడైన తనను గుర్తించి మరో సారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధారూరు జడ్పీటీసీ సుజాతా వేణుగోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వడ్ల నందు, పార్టీ మండల అధ్యక్షుడు రాజూనాయక్, ప్రధాన కార్యదర్శులు కావలి అంజయ్య, రాజుగుప్తా, వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్‌కుమార్, రైతు బంధు సమితి అధ్యక్షుడు వెంకటయ్య, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, రాములు, రాజేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, లక్ష్మయ్య, జైపాల్ రెడ్డి, బాలూనాయక్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, డైరెక్టర్లు, రైతు బంధు సమితి అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ధారూరు మండలం ధర్మపురిలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

# కాంగ్రెస్ గెలిస్తే మళ్లీ దళారుల రాజ్యం



రోహిత్‌రెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు

## తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

తాండూరు, నవంబర్ 2: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దళారుల రాజ్యం మళ్లీ వస్తుంది..దళితబంధు, రైతుబంధు వంటి పథకాలు ఆగిపోతాయ్..కరెంట్ కష్టాలు షురువైతయి...భూములకు భద్రత ఉండదు...కుర్చీ కోసం కొట్లాడే నాయకులకు ప్రజలను పట్టించుకునేంత సమయం ఉంటుందా...డబ్బులు ఇస్తే జనం ఓటేస్తారా...ఎక్కడనుంచో తాండూరుకు వస్తే కాంగ్రెస్‌కు ఓటు వేస్తారా? కాంగ్రెస్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. ప్రజల గురించి నిత్యం ఆలోచించే సీఎం కేసీఆర్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతది...బీఆర్ఎస్‌ను గెలిపించుకుని అభివృద్ధికి బాటలు వేయాలి... ప్రజల కోసం నిత్యం పరితపించే తమను గెలిపించాలని తాండూరు బీఆర్ఎస్ అభ్యర్థి పంజుగుల రోహిత్‌రెడ్డి అన్నారు. గురువారం తాండూరు నియోజకవర్గంలోని పెద్దేముల్ మండలం బయిమీది తండా, ఊరెంటి తండా, అడికిచర్ల, పాషాపూర్‌తో పాటు పలు గ్రామాల్లో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గిరిజన మహిళలు తెలంగాణ సర్కార్ చేసిన అభివృద్ధి, సంక్షేమంతో పాటు తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనంటు జై బీఆర్ఎస్ అంటూ నినాదాలు చేశారు. రోహిత్‌రెడ్డి మళ్లీ ఎమ్మెల్యే కావాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి పోడు భూములకు పట్టాభూములు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కష్టాలు తప్పవన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇట్లనే కొనసాగాలంటే కారుకే ఓటేయాలని సూచించారు. తొమ్మిదిన్నర ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో తాండూరు నియోజకవర్గంలో రూ. 1672.49 కోట్లతో అభివృద్ధి, రూ.1648.12 కోట్లతో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు వెల్లడించారు. తాండూరు పక్కనే ఉన్న కాంగ్రెస్ పాలిత కర్ణాటక రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు లేవన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తు చేశారు. మహిళల కష్టాలు తీర్చడం కోసం మిషన్ భగీరథద్వారా ఇంటింటికీ తాగు నీరు, అర్హులైన పేదలకు ఆసరా పింఛన్లు ఇస్తున్నామన్నారు. పేదలకు ఉచిత వైద్యం అందించేందుకు కార్పొరేట్ స్థాయిలో వైద్యసేవలు, విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించుటకు గురుకులాలు, మోడల్ స్కూల్‌తో పాటు ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాగానే ఎకరానికి రూ.16 వేల రైతు బంధు, సౌభాగ్యలక్ష్మి పేరుతో పేద మహిళలకు రూ.3000, రూ.400లకే వంటగ్యాస్, ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా సౌకర్యం, కేసీఆర్ ఆరోగ్యరక్ష ద్వారా వైద్య చికిత్సలకు రూ.15 లక్షలు, రేషన్‌పై సన్నబియ్యం, అర్హులైన వారికి రూ.5016 ఆసరా పెన్షన్లు, అగ్రవర్ణ పేదలకు గురుకులాలు, స్వశక్తి మహిళా గ్రూపులకు భవనాలతో పాటు పలు నూతన పథకాలను ప్రవేశ పెడతామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు గాజీపూర్ నారాయణరెడ్డి, రమేశ్, డీవై నర్సింహులు, అంజిల్‌రెడ్డి, నరేశ్‌రెడ్డి, వెంకటేశ్‌చారి, జనార్ధన్‌రెడ్డి, తోప్యానాయక్,జ్ఞానేశ్వర్, భరత్, ధన్‌సింగ్, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో రోహిత్‌రెడ్డి సతీమణి ఆర్తిరెడ్డి



కోట్‌పల్లి: తాండూరు బీఆర్ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డి ని గెలిపించాలని గురువారం ఒగ్లాపూర్, ఇందోల్ గ్రామాల్లో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ ప్రమోదినీ

# మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి

### ప్రచారంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



ముబారక్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కాలెయాదయ్య

నవాబుపేట,నవంబర్2: మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం ముబారక్‌పూర్, గుబ్బడిఫత్యేపూర్, గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆర్థికంగా అభివృద్ధి పరుస్తున్నారన్నారు. మరో సారి కేసీఆర్ సీఎం అవుతారని పేదల కోసమే ఆహర్నిశలు కృషిచేస్తున్న ప్రభుత్వానికి పట్టం కట్టాలని యాదయ్య కోరారు. రాష్ట్రానికి కొత్త కొత్త నాయకులు వచ్చి ప్రజలకు మోసపూరితమైనా హామీలను ఇస్తున్నారని వాటిని నమ్మవద్దన్నారు. మ్యానిఫెస్టోలను ఇంటిం టికీ పంచుతూ ప్రజల ఆశీర్వాదాన్ని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బందయ్య గౌడ్, పీఏసీఎస్ రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు దయా కర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, సర్పంచులు చిట్టేపు బాలమణి, యెర్వ విర్జిన జ్యూడ్స్‌రెడ్డి, పర్మయ్య, బల్వంత్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నాగిరెడ్డి, సీనియర్ నేతలు మల్లారెడ్డి, ఆనంద్‌రెడ్డి, రంగారెడ్డి, ప్రకాశం, రత్నం, ఖదీర్ ఉన్నారు.

## ఎమ్మెల్యే సతీమణి ఇంటింటి ప్రచారం



వికారాబాద్, నవంబర్ 2 : పట్టణంలోని ఎన్నెపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్‌కు మద్దతుగా పార్టీ నాయకులతో కలిసి ఆనంద్ సతీమణి డాక్టర్ సబిత గురువారం ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ముత్యంరెడ్డి, కౌన్సిలర్లు పుష్పలతారెడ్డి, పావని, అనంత్ రెడ్డి, కృష్ణా రెడ్డి, గోపాల్, నవీన్‌కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కు మార్, నాయకులు మల్లేశం, షకీల్, అనీల్, షఫీ పాల్గొన్నారు.

## రోహిత్‌రెడ్డిని గెలిపించి బీసీల సత్తా చూపిస్తాం

### బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలు జ్యోతి

తాండూరు, నబంబర్ 2: తాండూరు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికే బీసీ సంఘం మద్దతు పలుకుతుందని బీసీ మహిశా సంఘం అధ్యక్షురాలు జ్యోతి పేర్కొన్నారు. గురువారం తాండూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో బీసీ సంఘం ప్రతినిధులతో కలిసి ఆమె మాట్లాడారు. బీఆర్ఎస్‌కు బీసీ సంఘం మద్దతు తెలిపితే కాంగ్రెస్‌లో ఉన్న కొందరు బీసీలు తప్పుపడుతూ, బీసీ సంఘం కన్వీనర్ రాజ్‌కుమార్‌పై విమర్శలు చేయడం సరికాదన్నారు. బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు చేసిన మేలుతో పాటు తాండూరులో రోహిత్‌రెడ్డి నియోజకవర్గం అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాల అమలుతో పాటు బీసీల అభివృద్ధికి కృషి చేయడంతో బీసీ సంఘం రోహిత్‌రెడ్డికి మద్దతు తెలుపుతూ గెలిపిస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. 70 ఏండ్లుగా ఏమీ చేయని కాంగ్రెస్, బీజేపీలు ఇప్పుడు బీసీలకు మేలు చేస్తామని చెప్పడం విడ్డూరమని విమర్శించారు. మత్స్య, నేత, గీత, యాదవ, రజక, నాయీ బ్రాహ్మణ, విశ్వకర్మ, అత్యంత వెనుకబడిన బీసీ వర్గాలను ఆదుకున్న ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. నీచ రాజకీయం చేసే బీసీ ద్రోహులు రాజ్‌కుమార్‌ను ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. తాండూరులో అత్యధిక మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డిని గెలిపించి బీసీల సత్తా చూపిస్తామని సవాల్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘం ప్రతినిధులు విజయలక్ష్మి, బసవరాజ్, రాము, నర్సింగ్, మల్లేష్, రమేష్, నరేష్, రాజు, ఆనంద్, నగేష్, టైలర్ రమేశ్ తదితరులున్నారు.